



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 37 | గురువారం 18 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 37 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 THURSDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00


## బీచ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి...



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 17 : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26, 27, 28 తేదీల్లో బాపట్ల సూర్యలంక బీచ్ లో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై అమరావతి సచివాలయంలో గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, గనుల, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్,బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వాసుదేవ వినోద్ కుమార్ ర్లతో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, వేమూరి ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు మరియు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. బీచ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. సముద్ర తీరం ఇసుకలో రాళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, పర్యాటకులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.అన్ని జాగ్రత్తలు పాటిస్తూ అత్యంత వైభవంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.



### ఇది ఆరంభం మాత్రమే..

## ఇంకా ఎన్నో సంస్థలతో చర్చలు జరుగుతున్నాయి: నారా లోకేశ్





అమరావతి: స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు .సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు వివరించారు."భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం.దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డేటా సిటీ నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నాం" అని లోకేశ్ వివరించారు.

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా: సీఎం చంద్రబాబు

అమరావతి: ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.

**మహిళల ఆరోగ్యానికే పెద్దపీట :** మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. "మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

**ప్రజారోగ్యానికి భరోసా :** ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ



ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**మహిళాభ్యున్నతే లక్ష్యం :** మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

**ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు :** ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

**విశాఖపై వరాల జల్లు :** విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను. విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం" అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు



న్యూఢిల్లీ : ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ' ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు.చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిం చారు. "చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ) ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

### లిక్కర్ కేసులో మరో మలుపు..

## మిథున్ రెడ్డిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ పిటిషన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పరిణామం కేసులో మరో కీలక మలుపుగా మారింది.మద్యం స్కామ్‌కు సంబంధించిన కీలక సమాచారం రాబట్టేందుకు మిథున్ రెడ్డిని ఐదు రోజుల పాటు తమ విచారణకు అనుమతించాలని సిట్ అధికారులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే.ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎంపీ మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం, సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తిరిగి రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలని కోర్టు ఆదేశించడంతో ఆయన లొంగిపోయారు.మరోవైపు, ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశ్రాంత అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీలకు కోర్టు గతంలోనే షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ లభించలేదు. కాగా, ఈ కుంభకోణంలో భాగంగా ఇప్పటికే భారీ మొత్తంలో నగదు, ఆస్తులను అధికారులు జప్తు చేశారు. సిట్ పిటిషన్‌పై కోర్టు ఎలా స్పందిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం ముందుకు వచ్చింది: జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 17 : బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అంత రాయం లేకుండా అధికా రులు వేగంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలి పారు. బాపట్ల పట్టణంలోని వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం ముందుకు వచ్చిందని కలెక్టర్ చెప్పారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో ఎంతమంది రైతులు, ఎంత పంట సాగు చేశారో ఆరా తీశారు. మన జిల్లాలో గోదాముల సంఖ్య, వాటిలో నిల్వ సామర్థ్యం, ప్రస్తుతం కొనుగోలు చేసిన పొగాకు నిల్వలపై సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. నిల్వ సామర్థ్యం లేకపోతే పొరుగు జిల్లాలకు వాటిని పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 7,788 మంది రైతుల నుంచి 12వేల మెట్రిక్ టన్నుల పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మరో 1,600 మెట్రిక్ టన్నుల పొగాకును రైతుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన పొగాకును ఆయా గోదాములలో భద్రపరచడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిన పొగాకు కొరకు గోదాముల కొరత, నిల్వ సామర్థ్యంపై ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు పొగాకు కొనుగోళ్లపై పర్యవేక్షణ ఉండాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఆయన వెంట మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ,, ఆర్డీవో పి.గ్లోరియా, తహసిల్దార్ సలీమా, తదితరులు ఉన్నారు.

# మత్తుపదార్థాలను రవాణా చేసినా,విక్రయించినా కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్**
**-మత్తుపదార్థాలకు బానిసలవుతున్న వారిలో ఎక్కువ శాతం విద్యార్థులు, యువతే**
**-మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి**



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 17 : మత్తుపదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలు, వాటి బానిసత్వం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తుపై కలిగే ప్రభావం మొదలైన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఈగల్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాలు సమాజంపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నాయన్నారు. వీటికి ఆకర్షితులవుతున్న వారిలో అధికంగా యువత, విద్యార్థులే ఉన్నారాని తెలిపారు. సరదాగా ఒకసారి సేవించడానికి ప్రయత్నించి, చివరికి వాటికి బానిసలుగా మారిపోతున్నారన్నారు . వీటి వినియోగం వలన మెదడు, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్రమైన ప్రభావం



పడుతుంది. దీనివల్ల వారి ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతోందని తెలిపారు. మత్తుపదార్థాల విక్రయం, అక్రమ రవాణా, వినియోగం చట్ట ప్రకారం నేరమని, ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఈగల్ బృందాలు మరియు జిల్లా పోలీస్ అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి వాతావరణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎవరైనా మత్తుపదార్థాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తెచ్చేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సహాయం చేస్తుందన్నారు. అటువంటి వారికి బాపట్ల జిల్లాలోని చిన్నగంజాంలో గల డి-అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాలు కలిగి ఉన్నా, వాటిని విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి, లేదా టోల్ ఫ్రీ నంబర్లు 1972, 112 లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సమాజంలో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలు, యువత తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు.

# ప్రతి మానవాళి విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ ముందుకు వెళ్లాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 17 : బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ రాజు కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలోని ప్రజలకు, అధికారులకు, వివిధ విశ్వకర్మ సంఘం నాయకులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఏ యుగంలోనైనా విశ్వకర్మ వారి కృషి నుండి దేశం ముందుకు వెళు తుందని, రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ కుల వృత్తుల వారి అభివృద్ధికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అనే పథకాన్ని తీసుకువచ్చారని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలో అమలు చేస్తూ విశ్వకర్మ కుల వృత్తులు చేసే వారికి బ్యాంకు రుణాలు అందజేసి, వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని, ఈ అవకాశాన్ని విశ్వకర్మ కుల వృత్తుల వారు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, విశ్వకర్మ సంఘ సభ్యులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో విశ్వకర్మ కులస్తులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా, వారి అభివృద్ధికి సహాయపడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, రేపల్లె సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి శివ నాగేశ్వరరావు,జిల్లా అధికా రులు, విశ్వకర్మ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ పారదర్శకత కోసమే స్మార్ట్ కార్డులు

**వలపర్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి**



రాయల్ జర్నలిజం(మార్టూరు) సెప్టెంబర్ 17 : ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా సరుకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రైస్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో ప్రజలకు ఎమ్మెల్యే ఏలూరి స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. వలపర్ల గ్రామంలో 2992 స్మార్ట్ రైస్ కార్డులను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గ్రామంలో 1700 మంది పెన్షన్ తీసుకుంటున్నారని, ప్రతినెల పెన్షన్ రూపంలో రూ. 60,68,000 పెన్షన్ దారులకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమానికి అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. పేదలను సంపన్నులుగా తీర్చిదిద్దేలా అద్భుత ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ స్మార్ట్ రైస్ కార్డుల ద్వారా బియ్యం, పిండి, పప్పులు, నూనె వంటి అవసరమైన సరుకులు పూర్తిగా పారదర్శకంగా, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇకపై ఏ విధమైన అవినీతి, మధ్యవర్తుల దోపిడీ లేకుండా ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సరుకు నేరుగా అందుతుందన్నారు. ఈ నూతన స్మార్ట్ కార్డు ద్వారా ఎవరి పేరుపై వస్తువులు తీసుకున్నారో, ఎన్ని సార్లు తీసుకున్నారో స్పష్టంగా నమోదు అవుతుందన్నారు. మన ప్రభుత్వం సంక్షేమాన్ని ఒక హక్కుగా భావిస్తోందని పేద, మధ్యతరగతి కుటుంబాలు సౌకర్యవంతంగా జీవించడానికి ఆహార భద్రత చాలా ముఖ్యం అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి రక్షణ కవచంలా నిలుస్తాయని పేర్కొన్నారు. వలపర్ల గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. వలపర్ల గ్రామానికి రూ. కోట్లతో సిసి రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రశాంతి, రాంబాబు , మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా రామాంజనేయులు, సెక్రటరీ హరిబాబు, సర్పంచ్ బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు ,పిఏసిఎస్ అధ్యక్షులు హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంజన వెంకట సుబ్బారావు, బషీరు, గుంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా ఇబ్బంది పెడితే సమాచారం ఇవ్వండి - పట్టణ సీఐ రాంబాబు

రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 17 : స్కూల్ కి వెళ్లే సమయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా నాకు చెప్పండి... నేను వాళ్ళ పని పడతానని పట్టణ సీఐ రాంబాబు వసతి గృహ బాలికలకు తెలిపారు. బాపట్ల పట్టణంలోని సమీకృత గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం వసతి గృహ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాల సమయంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని చదువుకుని ఉద్యోగం వచ్చే వరకు చదివి ప్రయోజకులు కావాలన్నారు. అపరిచిత వ్యక్తులకు మీ సమాచారం అసలు ఇవ్వొద్దు. మీకు తెలియని వ్యక్తులతో మీరు పట్టించుకోవద్దు. స్కూల్ కి వెళ్లే సమయంలో రోడ్లు దాటే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని చెప్పారు. స్కూల్ సమయంలోనే కష్టపడి చదివితే మంచి జీవితం ఉంటుం దని చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయ్ కుమార్, కానిస్టేబుల్స్ కాటంరాజు తదితరులు ఉన్నారు.



# స్థానిక ఏరియా హాస్పిటల్ లో స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం

**-మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలి**
**-ఆశా వర్కర్లు, ఎ. ఎన్. ఎం.లు ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ పరీక్షల పై అవగాహన కల్పించాలి**
**-మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించు కోవాలి**





రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 17 : అసంక్రమిత వ్యాధు లురాకుండా మహిళ లు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక ఏరియా హాస్పిటల్ లో స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , శాసనస భ్యులు వేగేశననరేంద్ర వర్మ కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద 18 సంవత్సరా లు నిండిన మహిళ లందరూ తప్పని సరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వైజాగ్ లో ప్రారంభిస్తు న్నారని ఆయన చెప్పారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్2వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఆశా వర్కర్లు, ఎ. ఎన్. ఎం.లు ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ పరీక్షల పై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలని ఆయన చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచన మేరకు మందులు వాడుకోవాలని ఆయన చెప్పారు. మహిళలు అవసరం ఉన్న లేకపోయినా కూడా క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్యులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది డెంగ్యూ జ్వరాలు పై సర్వే చేపట్టాలని ఆయన చెప్పారు. డెంగ్యూ జ్వరాలు వచ్చిన వారు బ్లడ్ శాంపిల్స్ కొరకు ఎలాంటి నగదును చెల్లించిన అవసరం లేదని జిల్లా వైద్యశాలలో అందుబాటులో ఉంటాయని అని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏరియా హాస్పిటల్ లో వార్డులను ఓపి విభాగాన్ని పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ లో రోగులతో మాట్లాడి వాళ్ళ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళల కోసం అన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఆయన చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం మహిళలు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని ఆయన చెప్పారు. మహిళలు క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకొని మొదట దశలోనే మందులు వాడుకొని తగ్గించుకోవచ్చు అని ఆయన చెప్పారు. వైద్య రంగంలో క్యాన్సర్ వ్యాధికి అనేక రకాల మందులు వచ్చాయని మహిళలు భయపడ నవసరం లేదని ఆయన చెప్పారు. మంచి ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో మెడికల్ మెడికల్ కాలేజి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# తెలుగు అధ్యయన కేంద్రం నెలకొల్పాలని చేసిన ప్రతిపాదనలు హర్షణీయం...

**భీమవరం**

అమరావతిలో తెలుగు అధ్యయన కేంద్రం నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనలు హర్షణీయమని పలువురు వక్తలు అన్నారు. భీమవరం ఛాంబర్ అఫ్ కామర్స్ భవనంలో బుధవారం తెలుగు భాషాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో పలువురు హర్షం ప్రకటించారు. 1984లో అప్పటి ముఖ్యమంత్రి 8ఎన్టీఆర్ తెలుగు లలితకళా తోరణం నెలకొల్పి తెలుగు భాషకు ఆంధ్రప్రదేశ్ లో ఊపిరి పోశారని, అప్పటి ప్రతిపాదనలను ఈనాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమల్లోకి తీసుకునిరావడం అభినందనీయమన్నారు. తెలుగు అధ్యయన కేంద్రం సంపూర్ణ మద్దతు పలకడం తెలుగు జాతికే గర్వకారణమని, ఈ విషయంపై తెలుగు వారందరు హర్షం తేలుతున్నారని అన్నారు. అనంతరం



ఎన్టీఆర్, తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జేజేలు పలికారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, కలిగొట్ల గోపాలాశర్మ, అరసవల్లి సుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, డిఆర్ నాగేశ్వరరావు, డివిఎస్ చంద్రజీ, ఎస్ సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

సీతానగరం :

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలంలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్య నిరోధకశాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. చిట్టిబాబు మాట్లాడుతూ, విద్యార్థులు దృఢ సంకల్పంతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆదర్శ సమాజాన్ని నిర్మించాలని హితవు పలికారు. నార్కోటిక్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ రెడ్డి మాట్లాడుతూ, 1985 చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల సేవనానికి ఉన్న శిక్షల గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ కె. హరేరామ కృష్ణ మాట్లాడుతూ, చెడు వ్యసనాల బారి నుంచి యువతను సరైన దారిలో పెట్టేందుకు కృషి



చేస్తున్న ప్రభుత్వ పోలీస్ శాఖను అభినందించారు. ముఖ్య అతిథి సీఐ పి.వి. సూర్యమోహన్ మాట్లాడుతూ, గంజాయి, కొకైన్ వంటి ఉత్ప్రేరకాల వల్ల మానవ శరీరంలోని కేంద్ర నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని, దీనివల్ల యువత భారతజాతి పూర్వ సాంస్కృతిక చరిత్రను కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాగరికత అంటే మత్తు పదార్థాలకు బానిసలై సమాజాన్ని నాశనం చేయడం కాదని అన్నారు. భారతీయులు కుల మత విద్వేషాలకు లొంగరని, అయితే కొన్ని విదేశీ శక్తులు భారతీయ యువతను మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుస్తున్నాయని తెలిపారు. మంచివారితో స్నేహం చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని, దీన్నే 'పాజిటివ్ పియర్ ప్రెజర్' అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్తలు షేక్ దర్గా మదనా, సుబ్బారావు, డాక్టర్ సుధామయి, అధ్యాపకులు నాగేశ్వరరావు, డాక్టర్ మాధవ్ వాణి, మీనాక్షి, అలేఖ్య, వెంకటేష్, ఫణీంద్ర కుమార్, దుర్గాప్రసాద్ తో పాటు విద్యార్థులు, మాదక ద్రవ్య నిరోధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

### తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, మహిళల ఆరోగ్య పరిరక్షణకు..

# "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ...

**ఆకివీడు**

బుధవారం ఆకివీడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భారత ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ముందు తీసుకెళ్లడం జరుగుతుందని, మధ్యప్రదేశ్ ఇండోర్ లో నేడు భారత ప్రధాని చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు మహిళలకు సంబంధించి అనేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లి అనారోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ముందుకు పోయే పరిస్థితి ఉండదన్నారు. ఆరోగ్యవంత మైన స్త్రీ దేశానికి అవసరమని, వైద్య పరీక్షలు, సూచనల ద్వారా ఆరోగ్యవంతమైన మహిళలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. తల్లి గర్భిణీగా ఉన్నప్పుడు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సంతానం కలుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని పౌష్టికాహారం అందించే ఆలోచనతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అవగాహన కోసమే నేడు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కుటుంబంలో మహిళ బాగుంటే ఆ కుటుంబం అంతా బాగుంటుందనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



సంయుక్తంగా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ముఖ్యంగా మహిళ ఆరోగ్యం మీద కుటుంబ ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. అటువంటి మహిళలకు బాల్యం, కౌమారం, యవ్వనం, నడివయస్సు, వృద్ధాప్య దశలలో ఆరోగ్య సంరక్షణ కోసం స్వస్ట్ నారీ నశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలకు, ఆడపిల్లలకు 14 అంశాలలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఆరోగ్యం ఉండగలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి అక్టోబరు రెండో తేదీ వరకు అనగా 15 రోజుల పాటు వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. మహిళలు, కిశోర బాలికలకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం, నోటి క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షల నిర్వహణ, రిఫరల్ సేవలు అందించడం, కిశోర బాలికలకు, మహిళలకు రక్తహీనత పరీక్షల నిర్వహణ, చికిత్సలు చేయడం, క్షయపరీక్ష, పిల్లల్లో సికిల్సెల్ అనీమియాను గర్తించి వైద్య సేవలు అందించడం, గర్భిణీ ప్రసూతి పరీక్షలు, పిల్లలకు టీకా సౌకర్యం, గర్భవతుల పరీక్షల నిర్వహణ పోషకాహారం ఆవశ్యకత గురించి వివరణ, రక్తదాన శిబిరాల నిర్వహణ, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు అందించడం ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సేవలను అందించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో వైద్య శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్ శాఖ, మునిసిపల్ శాఖ, డీఆర్డీఏ, మొదలగు శాఖలు భాగస్వాములవుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 471 ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. 18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 368 హెల్త్ అండ్ వెల్త్ సెంటర్లు, ఒక జిల్లా ఆసుపత్రి, నాలుగు ఏరియా ఆసుపత్రు లు, మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మొత్తం కలిపి 471 ప్రదేశాలలో, నేటి నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ప్రతీ రోజూ ప్రత్యేక వైద్యశిబిరాలను వైద్యనిపుణులు, పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. సభ ప్రారంభానికి ముందు తొలుత సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహించే 8వ రాష్ట్రీయ పోషణ మాసం 2025 గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రాష్ట్రీయ పోషణ మాసం ప్రతిజ్ఞను అందరితో చేయించారు. సమావేశం అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కేకును కట్ చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం, పౌష్టికి ఆహారం కిట్స్ అందజేయడం, రక్తదాన శిబిరం పరిశీలన, ఆస్పటల్ ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మం తెన రామరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. గీతా బాయి, ఐ సి డి ఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, ఎన్టీఆర్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, హాస్పటల్ సూపరింటెండెంట్ గీత భవాని, డాక్టర్ బిలాల్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐయినంపూడి శ్రీదేవి జేఎస్పీ ప్రతినిధి జుత్తిగ నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉండిలో ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం ఉండి**

బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉండి, ఎన్ ఆర్ పి అగ్రహారంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఉండి కూడలి డైవర్షన్ ఛానల్ వద్ద ఇరిగేషన్, పిడబ్ల్యుడి, జడ్పీ స్థలాలను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.



ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని భీమవరం ఆర్డీవోకు సూచించారు. ఈ స్థలాలలో ఏమైనా ఆక్రమణలు ఉంటే గుర్తించి సంబంధిత యజమానులకు ముందుగా నోటి జారీ చేయాలని, అనంతరం ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని తహాసిల్దార్ ను ఆదేశించారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహాసిల్దార్ నాగార్జున, రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, నాణ్యమైన పరిష్కారం చూపాలి



**భీమవరం**

బుధవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి రీ సర్వే, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, పి జి ఆర్ ఎస్,ఇళ్ల స్థలాలు,అన్నదాత సుఖీభవ వివిధ రెవెన్యూ అంశాలపై జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, తాహసిల్దారులతో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న ఫిర్యాదుదారులతో అధికారులు స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాల న్నారు. సమస్య పరిష్కారానికి అంత సమయం అవసరమైతే అందుకు గల కారణాలను కారణాలను వారికి వివరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ లో సివిల్ కేసులు ఉంటే ఆర్డీవో స్థాయిలో ప్రత్యేక కోర్ట్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఫస్ట్ ఫేజ్ రీసర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాహసిల్దార్ లాగిన్ లో వచ్చిన సుమోటో కుల ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన విచారణ చేసి ధ్రువీకరించాలని అన్నారు. ఇంటి స్థలాలుకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులును విచారణ నిర్వహించి, తనిఖీ కొరకు సంబంధిత ఆర్డీవోల ద్వారా జాయింట్ కలెక్టర్ కు సమర్పించాలని సూచించారు. జీవో ఎంఎస్ 30 కి సంబంధించి అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో నివాసాలు వున్న వారు ఇళ్ల పట్టాల కొరకుచేసుకున్న దరఖాస్తులను తనిఖీ చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ కు నివేదిక అందజేయాలన్నారు. జిల్లాలోని అన్నదాత సుఖీభవ సంబంధించిన వెబ్ లాండ్ ఆధార్ సీడింగ్ పెండింగ్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. భూ తగాదాలు, పి ఓ టి ఎస్సైన్మెంట్ కేసులు ఓఆర్సీఎంఎస్ వెబ్సైట్లో అప్డేట్ చేయాలన్నారువీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,తహసిల్దార్లు సర్వేయర్లు, డిటి ఎం.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీల గౌరవ వేతనం చెల్లించకపోవడంతో సర్వసభ్య సమావేశం బహిష్కరణ




**సీతానగరం:**

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజవర్గం సీతానగరం మండలం బుధవారం మండల ప్రజా పరిషత్ (%వీ్రా%) కార్యాలయంలో జరగాల్సిన సర్వసభ్య సమావేశం రసాభాసగా ముగిసింది. గత 26 నెలల నుంచి సీతానగరం మండల ఎంపీటీసీలకు గౌరవ వేతనం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు అందరూ ఆశ్చర్యపోయారు. ఎంపీపీ వాకౌట్ చేయడంతో, మిగతా సభ్యులందరూ కూడా సభా ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. దీంతో చేసేదేం లేక సమావేశానికి హాజరైన మండల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు నెమ్మదిగా వెనుదిరిగారు. ఎంపీడీవో ఎం భారతి సెలవులో ఉన్నందున, ఇన్చార్జ్గా వ్యవహరించిన ఈవోపీఆర్డి మూర్తి తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపణలుకూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లో ఇలాంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారని పలువురు అభిప్రాయవడ్డారు. ఎంపీటీసీలు, సర్పంచులకు గౌరవ వేతనం చెల్లించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రజా ప్రతినిధుల సమస్యలనే పట్టించుకోకపోతే, ఇక ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వైస్ ఎంపీపీ సత్యం మదన్ మోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఈ సమావేశాలు నామమాత్రంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయో ప్రజలకు తెలియడం లేదని, నిధుల వినియోగంపై కూడా అధికారులు పూర్తి సమాచారం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించిన తర్వాతే అభివృద్ధిపై సమగ్రమైన చర్చ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరైన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర నాయకులు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వెనుదిరిగారు.



# యువతకు బంపరాఫర్.. రూ.లక్ష, రూ.75వేల, రూ.50వేలు ఇస్తారు.. సింపుల్‌గా ఇలా చేస్తే చాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత కోసం 'ఆంధ్ర యువ సంకల్ప్ 2%ఖ%25' పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ డిజిటల్ మారథాన్‌లో యువత వీడియోల ద్వారా తమ ఆలోచనలను తెలియజేయవచ్చు. స్మార్ట్ యూత్ ఏపీ, యూత్ రెస్పాన్సిబిలిటీస్, ఫిట్ యూత్ ఏపీ అనే మూడు థీమ్‌లపై వీడియోలు రూపొందించాలి. గెలుపొందిన వారికి రూ.లక్ష వరకు బహుమతులు అందజేస్తారు. అంతేకాకుండా, తొమ్మిది మందిని 'ఆంధ్ర యూత్ బ్రాండ్ అంబాసిడర్–2కె25'గా ప్రకటిస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతకు అద్భుతమైన అవకాన్ని కల్పించింది.. రూ. లక్ష, రూ.75వేల, రూ.50వేలు గెలుచుకోవచ్చు. ' ఆంధ్ర యువ సంకల్ప్ 2%ఖ%25 ' పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. "వికసిత్ భారత్–2047, స్వర్ణాంధ్ర విజన్ 2047"లో యువతను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ప్లాన్ చేశారు. యువజన సర్వీసుల శాఖ ఈ డిజిటల్ మారథాన్‌ను మొదలుపెట్టింది. యువతలో సామాజిక స్పృహ కలిగించే వీడియోలు, కుటుంబ విలువలు, బంధాల గురించి.. ఫిట్‌నెస్ ప్రాముఖ్యత, %గా×% వంటి సాంకేతిక మార్పులకు ప్రజలను సిద్ధం చేసేలా ఈ కార్యక్రమ ఉద్దేశం. 'ఆంధ్ర యువ సంకల్ప్ 2%ఖ%25' ద్వారా యువత తమ ఆలోచనలను వీడియోల రూపంలో తెలియజేయవచ్చు. కుటుంబ విలువలు, ఫిట్‌నెస్‌తో పాటు సాంకేతికత గురించి కూడా చెప్పవచ్చు.ఈ 'ఆంధ్ర యువ సంకల్ప్ 2%ఖ%25'లో ప్రధానంగా మూడు థీమ్‌లు ఉన్నాయి.. స్మార్ట్ యూత్ ఏపీ, యూత్ రెస్పాన్సిబిలిటీస్, ఫిట్ యూత్ ఏపీ పేరుతో వీటిని ప్లాన్ చేశారు. ఫిట్ ఫర్ యూత్ ఏపీ థీమ్‌లో ఫిట్‌నెస్, లైఫ్ స్టైల్, స్పోర్ట్స్.. శారీరక, మానసిక ఆరోగ్యాలు.. పోషకాహారం వంటివి అంశాలు ఉంటాయి. యూత్ రెస్పాన్సిబిలిటీస్ థీమ్ విషయానికి వస్తే.. కుటుంబ సంబంధాలు, మానవీయ విలువలతో పాటుగా సామాజిక బాధ్యతలు వంటి అంశాలు ఉన్నాయి. స్మార్ట్ యూత్ ఏపీలో థీమ్ విషయానికి వస్తే.. 'ఏఐ సహా సాంకేతికంగా వస్తున్న మార్పులు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, సమాజంలో ఉన్న అపోహల్ని తొలగించడం' వంటివి ఉంటాయి.ఈ మూడు థీమ్‌లపై సమాజాన్ని చైతన్యపరచడంతో పాటుగా ప్రేరణ కలిగించేలా యువత వీడియోలు, షార్ట్స్ రూపొందించాల్సి ఉంటుంది. ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా, యూట్యూబ్ సహా వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఆంధ్ర యువ సంకల్ప్ 2కె25 హ్యాష్ ట్యాగ్‌తో పోస్టు చేయాలని సూచించారు. ఈ నెల 1న ఈ క్యాంపెయిన్ ప్రారంభమైంది.. ఈ నెల 30 వరకు కొనసాగుతుందని తెలిపారు అధికారులు. స్కూల్, కాలేజీలు, యూనివర్శిటీల విద్యార్థులు.. ఉద్యోగాలు చేసే యువత.. డిజిటల్ క్రియేటర్స్, సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్స్, ఫిట్‌నెస్ ట్రైనర్స్ ఇలా ఎవరైనా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావొచ్చు. ఒక్కొక్కరు ఈ మూడు థీమ్‌లపై వీడియోలు, షార్ట్స్ చేయాల్సి ఉంటుంది.. ఎన్ని వీడియోలు, షార్ట్స్ అయినా చేయొచ్చు.

# ఆ విద్యార్థులకు నెలకు రూ.300 వరకు ఇస్తారు..

## ఆ డబ్బులు నేరుగా బ్యాంక్ అకౌంట్‌లలో జమ



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు శుభవార్త తెలిపింది. వసతి గృహాల్లోని విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీల కింద నెలకు రూ.125 నుంచి రూ.255 వరకు, హెయిర్ కటింగ్ కోసం అదనంగా రూ.50 ఇవ్వనున్నారు. ఈ డబ్బు నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తారు. అంతేకాకుండా, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లు పంపిణీ చేయనున్నారు, ఇందులో టూత్‌పేస్టు, కొబ్బరి నూనె, సబ్బులు వంటివి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు ఒక శుభవార్త చెప్పింది. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు డబ్బులు ఇవ్వనుంది. ఈ మేరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో నక్కపల్లి, ఎలమంచిలి, నర్సీపట్నం, అనకాపల్లి, పాయకరావుపేట సహా పలు ప్రాంతాల్లో నడిచే సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే హాస్టళ్లలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కాలేజీల్లో చదివే విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. అయితే వీరికి వస్తువుల కొనుగోలు కోసం డబ్బులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇది విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం వసతి గృహాల్లో ఉంటున్న 3,569 మంది విద్యార్థులకు ప్రభుత్వం కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోంది. బాల, బాలికలకు తరగతుల వారీగా నెలకు రూ.125 నుంచి రూ.255 వరకు ఇస్తున్నారు. హెయిర్ కటింగ్ కోసం అదనంగా రూ.50 ఇస్తున్నారు.. అంటే మొత్తం కలిపి దాదాపు రూ.300 వరకు ఉంటుంది. ఈ డబ్బుల్ని నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తారు. అలాగే వసతి గృహాల్లో మంచి వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.కాస్మోటిక్ సామాగ్రి కొనుగోలు కోసం మొదటి విడతలో రూ.23 లక్షలు, రెండో విడతలో రూ.16 లక్షలు విడుదల చేసింది. 3 నుంచి 6 తరగతులు చదివే బాలురకు నెలకు రూ. 125, బాలికలకు రూ. 130 ఇస్తారు. 7 నుంచి 10 తరగతులు చదివే బాలురకు రూ. 150, బాలికలకు రూ. 200 ఇస్తారు. ఇంటర్ చదివే బాలురకు రూ. 200 నుంచి రూ. 265 వరకు ఇస్తారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. వసతి గృహ విద్యార్థులకు ఛార్జీలు ఎప్పటికప్పుడు అందజేస్తారు.. టూత్‌పేస్టు, కొబ్బరి నూనె, షాంపూ, సబ్బులు కొనడానికి ప్రతీ నెల ఇలా కొంత డబ్బు ఇస్తారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల, ఆదర్శ, కేజీబీవీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లు కూడా పంపిణీ చేయనున్నారు. కొబ్బరి నూనె, టూత్ పేస్ట్, టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, పౌడర్ డబ్బా, షాంపూ, సబ్బులు వంటివి ఇస్తారు. బాలికలకు రుతుక్రమ సమయంలో ఉపయోగించే రుమాళ్లు కూడా ఇస్తారు. బాలుర హెయిర్ కటింగ్ చేయించుకునేందుకు ఛార్జీలను కూడా పెంచారు.. గతంలో రూ.30 ఉండగా ఇప్పుడు రూ.50 చేశారు.

# ఆ జిల్లాలో కొత్త ఎయిర్‌పోర్ట్ ఫిక్స్..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏడు కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపింది. ప్రకాశం జిల్లాలోని ఒంగోలులో విమానాశ్రయం నిర్మాణం కోసం కొత్తపట్నం మండలంలో 1,098 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఇందులో వాన్‌పిక్‌తో పాటు ప్రభుత్వ, రైతుల భూములు ఉన్నాయి. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ స్థల పరిశీలన చేశారు. త్వరలో భూముల జాబితాను ఏపీఏడీసీఎల్‌కు పంపనున్నారు. మొదటి విడత భూసేకరణకు రూ.102 కోట్ల పరిహారం అవసరమని అంచనా వేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏడు విమానాశ్రయాలకు ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపింది. ఈ మేరకు కొత్త ఎయిర్‌పోర్ట్‌లకు సంబంధించిన కసరత్తు కూడా జరుగుతోంది. తాజాగా ప్రకాశం జిల్లా ఒంగోలు విమానాశ్రయం నిర్మాణం కోసం ప్రతిపాదించిన భూముల వివరాలను సర్వే నెంబర్ల వారీగా పంపాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీఎల్) జిల్లా అధికారులను కోరింది. కొత్తపట్నం మండలంలో విమానాశ్రయం కోసం మొదటి దశలో 798 ఎకరాలు, రెండో దశలో 300 ఎకరాలు, మొత్తం 1,098 ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించారు. ఈ భూముల్లో వాన్‌పిక్‌తో పాటు ప్రభుత్వ భూములు, రైతుల నుంచి సేకరించాల్సిన భూములు కూడా ఉన్నాయి.ఇటీవల ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ జిల్లా అధికారులతో కలిసి విమానాశ్రయం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు విమానాశ్రయం ఏర్పాటుపై అధ్యయనం చేయడానికి ఒక ప్రైవేటు సంస్థకు టెండర్లు పిలిచారు. ఈ క్రమంలో ప్రతిపాదిత భూముల వివరాలను సర్వే నెంబర్ల వారీగా పంపాలని ఏపీఏడీసీఎల్ కోరింది. ఇప్పటికే భూములకు సంబంధించిన జాబితా సిద్ధం చేశామిని.. త్వరలోనే ఆ జాబితాను ఏపీఏడీసీఎల్‌కు పంపనున్నట్లు సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. ఒంగోలు విమానాశ్రయం నిర్మాణం కోసం ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది.ఒంగోలు విమానాశ్రయం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీ నుండి వచ్చిన ప్రత్యేక బృందం కొత్తపట్నంలోని భూములను పరిశీలించింది. విమానాశ్రయం ఏర్పాటుకు అనుకూలంగా ఉందని తెలిపింది. ప్రాజెక్టు సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని ఏపీఏడీసీఎల్ ప్రకటన చేసింది. మొదటి విడత భూసేకరణకు రూ.102 కోట్ల పరిహారం అవసరమని అధికారులు అంచనా వేశారు.ప్రకాశం జిల్లాకు వాణిజ్యపరంగా మంచి పేరు ఉంది. ఇక్కడ గ్రానైట్, పొగాకు వంటి వ్యాపారాలు జరుగుతున్నాయి. చాలామంది ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారు. రామయ్యపట్నం పోర్టు దగ్గరలో ఉండటం, సముద్ర తీరం కూడా అందుబాటులో ఉండటంతో ఒంగోలులో ఎయిర్‌పోర్టు కట్టాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను చాలాసార్లు కలిశారు. సముద్ర తీరం దగ్గరగా ఉండటంతో ఒంగోలులో ఎయిర్‌పోర్టు కట్టడానికి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ఏపీలో ఆ రైల్వే స్టేషన్‌కు మహర్దశ.. కొత్తగా రెండు ప్లాట్ ఫాంలు, ఎయిర్‌పోర్ట్ రేంజ్‌లో లుక్, సౌకర్యాలు



అమరావతి : నంద్యాల రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి! అమృత్ భారత్ పథకం కింద 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కొత్త ఫ్లోరింగ్, స్టీల్ కుర్చీలు, వాహనాల పార్కింగ్ కోసం షెడ్డు వంటి ఆధునిక హంగులు సమకూరుతున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం లిఫ్ట్ సౌకర్యం, అదనపు ప్లాట్‌ఫామ్‌లు రానున్నాయి. ఈ మార్పులు ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందించనున్నాయి. త్వరలోనే స్టేషన్ కొత్త అందాలతో మెరిసిపోనుంది!ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే స్టేషన్‌లను అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేస్తున్నారు. కేంద్రం సహకారంతో నిధులు విడుదల కావడంతో పనులు చేస్తున్నారు. అయితే నంద్యాల రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. అక్కడ ఆధునికీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అమృత్ భారత్ పథకం కింద స్టేషన్‌కు రూ.21 కోట్లు మంజూరు చేయగా.. స్టేషన్ అభివృద్ధి పనులు, ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించనున్నారు. మొదటి విడతలో రూ.14 కోట్లతో పనులు మొదలుపెట్టారు. త్వరలో మరో రూ.7 కోట్లతో రెండో విడత పనులు మొదలు కానున్నాయి.నంద్యాల రైల్వే స్టేషన్‌లో పాడైన ఫ్లోరింగ్‌ను తొలగించి కొత్త ఫ్లోరింగ్ వేశారు. స్టేషన్‌లో సిమెంటు బల్లల స్థానంలో స్టీల్ కుర్చీలు ఏర్పాటు చేశారు. స్టేషన్ బయట ఉన్న షాపులను తీసేశారు. అక్కడ వేరే పనులు చేస్తున్నారు. వాహనాలు పార్కింగ్ చేయడానికి పెద్ద షెడ్డును నిర్మిస్తున్నారు. అధికారులు వచ్చే ఏడాదిలోపు పనులన్నీ పూర్తి చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. నంద్యాల రైల్వే స్టేషన్‌లో రద్దీని తగ్గించడానికి, ప్రయాణికుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కొత్తగా 4, 5 ప్లాట్‌ఫామ్‌లు, అండర్‌పాస్‌లు, రహదారి నిర్మాణం వంటి పనులు జరగనున్నాయి. దీనివల్ల ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నారు.నంద్యాల రైల్వే స్టేషన్‌కు రోజుకు 2 వేల మంది ప్రయాణికులు వస్తుంటారు. ప్రతిరోజు రూ.3 లక్షల వరకు ఆదాయం వస్తుంది. ఇది జిల్లా కేంద్రం కావడంతో స్టేషన్ ఎప్పుడూ రద్దీగా ఉంటుంది.. ప్రయాణికుల సౌకర్యం కోసం గతంలో ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. అయితే వృద్ధులు, బాలింతలు, గర్భిణులు, దివ్యాంగులు మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడేవారు. వారి సౌకర్యం కోసం ఇప్పుడు లిఫ్ట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా వారు సులభంగా ఒక ప్లాట్‌ఫాం నుంచి మరొక ప్లాట్‌ఫాంకు వెళ్లవచ్చు. అంతేకాకుండా క్యారేజ్ వాటరింగ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా రైళ్లు అవసరమైన నీటిని నింపుకొని వెళ్తాయి.మూలసాగరం, నూనెపల్లె ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు నిర్మిస్తారు. స్టేషన్ బయట ప్రహరీ గోడను కడుతున్నారు. మూలసాగరం నుంచి నౌమాన్ నగర్ వరకు కొత్త రోడ్డు వేస్తున్నారు. గతంలో ప్రయాణికులు ఒకటో నంబరు ప్లాట్‌ఫాం నుంచి రెండో నంబరు ప్లాట్‌ఫాంకు వెళ్లాలంటే రైలు పట్టాలు దాటాల్సి వచ్చేది. అది ప్రమాదకరంగా ఉండేది. అందుకే ఫుట్ ఓవర్ బ్రిడ్జి కట్టారు. ఇప్పుడు లిఫ్ట్ కూడా ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్, ప్రయాణికుల రాకపోకలకు వీలుగా స్టేషన్ ఆవరణలో రహదారి వెడల్పు చేస్తున్నారు. స్టేషన్ ముందర భాగం అందంగా ఉండేలా ఫౌంటేన్, వివిధ రకాల బొమ్మలు ఏర్పాటు చేయనున్నారు. ముఖద్వారాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని పెంచారు. దీంతో ఎక్కువ వాహనాలు నిలుపుకొనేందుకు అవకాశం ఏర్పడనుంది.


# ఏపీఎస్ఆర్టీసీ ఐడియా భలే ఉంది.. తొలి సీఎన్‌జీ బస్సు రెడీ, తక్కువ ఖర్చుతో!




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ డీజిల్ వినియోగాన్ని తగ్గించి, కాలుష్యాన్ని నివారించేందుకు సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. చిత్తూరు ఆర్టీసీ డిపోలో డీజిల్ బస్సును సీఎన్‌జీ బస్సుగా మార్చారు. రాష్ట్రంలోనే ఇది మొదటి ప్రయత్నం. దీని ద్వారా పర్యావరణానికి మేలు జరగడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని ఆర్టీసీ భావిస్తోంది. మరోవైపు చిత్తూరు ఆర్టీసీ కార్గో సేవలు ప్రజలకు చేరువ అవుతూ ఆదాయాన్ని మరింత పెంచుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో డీజిల్ ఖర్చు తగ్గించి కాలుష్యాన్ని నివారించే దిశగా అడుగులు వేస్తోంది. అందుకే డీజిల్ బదులు సీఎన్‌జీతో నడిచే బస్సులపై ఫోకస్ పెట్టింది. చిత్తూరు ఆర్టీసీ రెండో డిపో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. డీజిల్ బస్సును సీఎన్‌జీ బస్సుగా మార్చారు.. రాష్ట్రంలోనే ఇది మొదటిసారి. థింక్ గ్యాస్ సంస్థ సహకారంతో ఆర్టీసీ ఈ బస్సును మార్చేసింద. ఈ సీఎన్‌జీ బస్సులో 8 సిలిండర్లు ఉన్నాయి. ఒక్కో సిలిండర్ 11.2 కిలోల గ్యాస్‌తో నింపుతారు. కిలో గ్యాస్‌తో 5 కి.మీ. వెళ్లవచ్చు. ఈ బస్సును చిత్తూరు–వేలూరు మార్గంలో నడుపుతున్నారు. ఈ బస్సుకు ఏడాది పాటు ట్రయల్ రన్ నిర్వహిస్తారు. డీజిల్ బస్సు కన్నా సీఎన్‌జీ బస్సు పర్యావరణానికి మంచిది.. అలాగే ఖర్చు కూడా తక్కువే అవుతుంది.. అందుకే ఆర్టీసీ ఈ ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రయోగం సక్సెస్ అయితే కనుక మరికొన్ని డీజిల్ బస్సుల్ని కూడా సీఎన్జీ బస్సులుగా మార్చేయనున్నారు. మరి ఈ సీఎన్‌జీ ప్రయోగం ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.అలాగే చిత్తూరు ఆర్టీసీ కార్గో సేవలు పుంజుకుంటున్నాయి.. ప్రజలకు పార్శిల్ సేవలను దగ్గర చేస్తూ ఆదాయం పెంచుకుంటోంది. లాజిస్టిక్స్ రంగంలో తనదైన ముద్ర వేస్తోంది. ఒకేసారి 10 నుంచి 12 టన్నుల సరుకును నిర్ణీత సమయంలో చేరవేస్తోంది. దీని ద్వారా ప్రజల్లో నమ్మకం సంపాదించింది. 2017లో రూ.10 వేల ఆదాయంతో మొదలైన ఈ సేవలు, ఇప్పుడు రోజుకు రూ.1.50 లక్షలు ఆర్జిస్తున్నాయి. సింగూ సొల్యూషన్స్ ప్రైవేట్ సంస్థ ఏజెన్సీల ద్వారా పార్శిల్ బుకింగ్ సేవలను నిర్వహిస్తోంది. వాటికి కమీషన్ చెల్లిస్తోంది.భవిష్యత్తులో పార్శిల్ సేవలతో పాటు డోర్ డెలివరీలను పెంచేందుకు ఆర్టీసీ ప్రయత్నిస్తోంది. ప్రారంభంలో తక్కువ ఆదాయం వచ్చినప్పటికీ, ఇప్పుడు మంచి లాభాలు వస్తున్నాయి. చిత్తూరు వన్, చిత్తూరు టు, కుప్పం, పలమనేరు, పుంగనూరు, వి.కోట బస్టాండులలో పార్శిల్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ డిపోల పరిధిలో రోజుకు కనీసం 650 పార్శిళ్లు బుక్ చేస్తుండగా..నెలకు రూ.42 లక్షలకు పైగానే ఆదాయం వస్తుందని చెబుతున్నారు. చిత్తూరుకు పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సైతం కార్గో సేవలు అందుతున్నాయి.

# కాణిపాకం ఆలయంలో వినాయకుడి లడ్డూ వేలం..

## 21 కేజీల లడ్డూ హైదరాబాద్ భక్తుడికి దక్కింది, ధర ఎంత పలికిందంటే





అమరావతి : చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో 21 కిలోల మహాలడ్డూను హైదరాబాద్‌కు చెందిన సుభాష్ గుప్తా రూ.6.25 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో పెంచల కిషోర్ లడ్డూను అందజేశారు. తెప్పోత్సవంలో ఎమ్మెల్యే మురళీ మోహన్ పాల్గొన్నారు, గణేష్ దీక్ష భక్తులు ఇరుముడులు సమర్పించారు.చిత్తూరు జిల్లాలో కొలువైన ఉన్న కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో లడ్డూకు వేలం పాట నిర్వహించారు. కాణిపాకం ఆలయంలో 21 కిలోల బరువు కలిగిన మహాలడ్డూకు రూ.6.25 లక్షలు ధర పలికింది. ఈ లడ్డూ మహా ప్రసాదాన్ని హైదరాబాద్‌కు చెందిన సుభాష్ గుప్తా వేలం పాటలో సొంతం చేసుకున్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈవో పెంచల కిషోర్ వీరికి లడ్డూను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకంలో లడ్డూ మహా ప్రసాదానికి వేలం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.లడ్డూ ప్రసాదం వేలంపై ఎమ్మెల్యే మురళీమోహన్ పోస్ట్ పెట్టారు. 'కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా స్వామి వారికి నివేధించిన లడ్డూను వేలం వేశారు. మంగళవారం రాత్రి కళ్యాణ వేదికలో "పూతలపట్టు శాసనసభ్యులు గౌ.డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్" గారు ఆధ్వర్యంలో ఈవో పెంచల కిషోర్ సమక్షంలో స్వామి వారి మహా ప్రసాదం 21 కేజీల మహా ప్రసాదం లడ్డూను వేలం పాటలో వేయగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హైదరాబాదుకు చెందిన వికలాంగులు సుభాష్ గుప్తా గారు స్వామివారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డూను 6,25,000/- రూపాయలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ గారు మరియు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు' అని తెలిపారు.కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం తెప్పోత్సవం సందర్భంగా గణేష్ మాల ధరించిన భక్తులు అధిక సంఖ్యలో ఇరుముల్లు సమర్పించారు. సుమారు 60 మంది గణేష్ దీక్ష భక్తులు స్థానికులు, ఉభయదారులు ఆధ్వర్యంలో కల్యాణకట్ట మిద్దె పై ఉన్న మండపం నుంచి ఇరుముళ్ళు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ గణేష్ దీక్ష ఇరుముడుల పూజలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గణేష్ దీక్ష తీసుకున్న భక్తులు ఎమ్మెల్యే మురళీమోహన్‌ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో 21 రోజులపాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. మంగళవారం రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో చివరి రోజు తెప్పోత్సవంలో ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ తెప్పోత్సవం సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవమూర్తులను పుష్కరిణిలో తెప్పపై అధిరోహించి పుష్కరిణిలో మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ తెప్పపై తిప్పారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక హారతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వెయ్యి గజాలు.. రూ.11.50 కోట్లు.. రంగంలోకి హైడ్రా.. చివరకు ఏం జరిగిందో తెలుసా..

హైదరాబాద్: హైదరాబాద్ కొండాపూర్ మాధవ హిల్స్‌లోని వెయ్యి గజాల పార్క్ భూమిని ఆక్రమణల నుంచి హైడ్రా రక్షించింది. స్థానికుల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన హైడ్రా అధికారులు, పోలీసు బందోబస్తు మధ్య గోడలు, షెడ్లను కూల్చివేశారు. సుమారు రూ.11.50 కోట్ల విలువైన ఈ స్థలాన్ని తిరిగి ప్రజలకు అందించారు. హైడ్రా వేగవంతమైన చర్యలు ప్రజల నమ్మకాన్ని పెంచి, పచ్చని ప్రదేశాలను కాపాడుతున్నాయి. ఈ చర్యల వల్ల వాయు కాలుష్యం తగ్గిపోవడం, పిల్లలకు ఆడుకునే ప్రదేశం, వృద్ధులకు విశ్రాంతి స్థలం లభించడం వంటి లాభాలు కలుగుతున్నాయి. నగర భవిష్యత్తుకు పచ్చదనం నిలబెట్టడంలో హైడ్రా చేస్తున్న కృషి ప్రశంసనీయమైంది.హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న నగరంగా మారుతున్న కొద్దీ ప్రజా వనరులపై ఒత్తిడి పెరుగుతోంది. పెద్ద పెద్ద భవనాలు, వాణిజ్య సముదాయాలు వేగంగా పెరిగిపోతున్న ఈ కాలంలో పార్కులు, గ్రీన్ స్పేస్‌లు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో హైడ్రా ( %న్ణ=ూ%) చేపడుతున్న చర్యలు నగరానికి ఎంతో అనుకూలంగా ఉంటోంది. తాజాగా కొండాపూర్ మాధవ హిల్స్ ఫేజ్%-%2లో సుమారు వెయ్యి గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ భూమి అనధికారికంగా ఆక్రమించబడింది. స్థానికులు గోడలు కట్టి, షెడ్లు వేసి పార్కు స్థలాన్ని వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే హైడ్రా అధికారులు స్పందించి, స్థానిక రెవెన్యూ మరియు పోలీసు శాఖలతో కలిసి పరిశీలనలు జరిపారు. నిర్ధారణ అనంతరం మంగళవారం కూల్చివేతలు చేపట్టి, పార్కు స్థలాన్ని తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ స్థలపు అంచనా విలువ దాదాపు రూ.11.50 కోట్లు. ఇంత పెద్ద విలువైన భూమిని కాపాడటం కేవలం ప్రభుత్వ ఆస్తి రక్షణకే కాకుండా భవిష్యత్తు తరాల కోసం ప్రదేశాన్ని కాపాడినట్టే. హైడ్రా చర్యతో ప్రాంతీయులు సంతోషం వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా.. వర్షాలు ముంచెత్తుతున్న వేళ నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఒక చెరువు నుంచి మరో చెరువుకు ఉన్న నాలాలు కబ్జాకు గురి అవ్వడంతో పాటు.. వరద కాలువలన్నీ ఎక్కడో ఒక దగ్గర ఆక్రమణలకు గురై వరద నీరు తమ నివాసాలను ముంచెత్తుతోందని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉంది.. నాలా ఎంత వెడల్పులో ఉంటే సరిపోతుంది అనే విషయాన్ని అధ్యయనం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వీటితో పాటు.. సర్వే నంబరు ఒకటి చూపించి మరో చోట ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని.. పార్కులు, ప్రజావసరాలకు ఆద్దేశించిన స్థలాలు కబ్జా చేస్తున్నారంటూ పలువురు ఫిర్యాదులందజేశారు. ఇలా హైడ్రా ప్రజావాణికి వచ్చిన 26 ఫిర్యాదుల్లో ఎక్కువ నాలాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపైనే ఉన్నాయి. ఫిర్యాదులను హైడ్రా అదనపు కమిషనర్ శ్రీ ఎన్ అశోక్



కుమార్ పరిశీలించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

## ఒంటిపై నూలుపోగు లేకుండా యువతి డెడ్ బాడీ.. ఏం జరిగింది..?




మహిళల భద్రతపై ఎన్నో చట్టాలు, కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ.. వాస్తవానికి పరిస్థితులు మాత్రం భయానకంగానే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో ఓ యువతి ఒంటిపై నూలుపోగు లేకుండా మృతదేహం బయటపడటం సమాజాన్ని కుదిపేసింది. ఈ ఘటన మహిళలకు ఎక్కడా రక్షణ లేకుండా పోతుందనే భావన కలిగిస్తోంది. నేరస్తులు చట్టాలను పట్టించుకోకుండా దారుణాలకు పాల్పడుతున్న తరుణంలో.. కేవలం చట్టాలు కాకుండా వాటి వాటి అమలు కఠినంగా చేయడం.. సమాజంలో భద్రతా వాతావరణం కల్పించటం అత్యవసరం.హైదరాబాద్ రాజేంద్రనగర్ పరిధిలో వెలుగులోకి వచ్చిన సంఘటన సమాజాన్ని కుదిపేసింది. కిస్మత్‌పూర్‌లోని ఓ వంతెన కింద గుర్తించబడిన యువతి మృతదేహం చుట్టూ అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతురాలు 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సులో ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. దుస్తులు లేకుండా కనిపించడంతో ఈ ఘటన వెనుక లైంగిక దాడి, ఆపై హత్య జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేశారు. క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తూ సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయాందోళనలు పెరిగాయి. ముఖ్యంగా మహిళలు, యువతులు రాత్రి వేళల్లో బయటికి వెళ్లేందుకు వెనుకంజ వేస్తున్నారు.మహిళా భద్రత కోసం సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది. సురక్షిత వాతావరణం కల్పించకపోతే.. ఇలాంటి దారుణాలు పునరావృతం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సురక్షిత రవాణా సౌకర్యాలు, పబ్లిక్ ప్రదేశాల్లో సరైన వెలుగులు, సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి. మహిళలు రాత్రి ఒంటరిగా ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా.. చట్టపరమైన కఠిన చర్యలు వేగంగా అమలులోకి వస్తేనే ఇలాంటి సంఘటనలు తగ్గుతాయని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చిన ఇలాంటి ఘటనలు జరుగుతుండటం ఎంతో బాధాకరం.సమాజం మహిళను గౌరవించే దిశగా మారలేకపోవడం, చట్టాలు ఉన్నా వాటి అమలు సడలిపోవడం, న్యాయం ఆలస్యం కావడం వంటివి ఈ భయంకర పరిస్థితికి కారణం అవుతున్నాయి. ఒక ఘటన బయటపడితే కొన్ని రోజులు హడావిడి, తర్వాత మళ్లీ మర్చిపోవడం.. ఇలాగే చక్రంలా తిరుగుతూ వస్తోంది. ఈ పరిస్థితుల్లో కేవలం ప్రభుత్వం కృషి చేయడం సరిపోదు. ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థలో మహిళ పట్ల గౌరవం నేర్పించాల్సిన అవసరం ఉంది. పోలీసు వ్యవస్థ మరింత బలపడాలి.. దర్యాప్తులు వేగవంతమై నేరస్తులు తప్పించుకోలేని విధంగా చట్టాలు అమలులోకి రావాలి. మహిళ భద్రత అనేది నినాదం కాదు.. సమాజపు గౌరవానికి మూలస్తంభం కావాలి.

## తెలంగాణలో కుండపోత వర్షాలు.. పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ

తెలంగాణలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్‌లోనూ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.%తెలంగాణ ప్రజలకు మరోసారి వర్షం హెచ్చరికలు జారీ అయ్యాయి. నేటి నుంచి రెండ్రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు అంచనా వేశారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. తెలంగాణ, మహారాష్ట్ర పరిసరాల్లో బలహీనపడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది.నేడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ ఆలర్ట్ జారీ చేశారు. ఇక కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ మేరకు ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. రెండ్రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు నగరాన్ని అతలాకుతలం చేశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి, రోడ్లు నదులను తలపించాయి. ఈ వర్షాల వల్ల ముగ్గురు యువకులు గల్లంతు కాగా.. ఇప్పటికీ వారి ఆచూకీ లభ్యం కాలేదు. ఈ భయంకరమైన అనుభవాల నేపథ్యంలో వర్ష సూచన అంటేనే నగరవాసులు ఉలిక్కిపడుతున్నారు. అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

## తెలంగాణలో మహిళలకు అలర్ట్.. మంత్రి సీతక్క కీలక నిర్ణయం.. సెప్టెంబర్ 22న..



హైదరాబాద్: తెలంగాణలో మహిళా ఉద్యోగుల కోసం మంత్రి సీతక్క ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వారి సమస్యలు, సవాళ్లపై చర్చించి, పరిష్కార మార్గాలను అన్వేషించనున్నారు. మహిళా ఉద్యోగుల సంక్షేమం కోసం కొత్త విధానాలు రూపొందించడానికి ఈ సమావేశం ఒక వేదిక కానుంది. అంతేకాదు.. మహిళా సమానత్వం కోసం చిన్నప్పటి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మరి ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి.తెలంగాణ ప్రభుత్వంలో మహిళా ఉద్యోగుల పాత్ర, వారి సవాళు, సమస్యలు, అవకాశాలపై చర్చించేందుకు సెప్టెంబర్ 22న ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలంగాణ మంత్రి సీతక్క ప్రకటించారు. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న కుటుంబ, వృత్తి బాధ్యతల సవాళ్లపై ఈ సమావేశంలో లోతైన చర్చ జరగనుంది. సెప్టెంబర్ 22 సమావేశంలో లభించే అభిప్రాయాలు కొత్త విధాన రూపకల్పనకు మార్గదర్శకమవుతాయి.ఉద్యోగిణుల సౌకర్యం, భద్రత, వృత్తి అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక ప్రతిపాదనలు చర్చిస్తారు. సచివాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో.. మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘానికి కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మంత్రులు సీతక్క, కొండా సురేఖ హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.రౌండ్ టేబుల్ సమావేశం ప్రధాన అంశం మహిళా సమానత్వం , సాధికారత. చిన్నతనం నుంచే పిల్లలకు మహిళల పట్ల గౌరవాన్ని నేర్పించడమే సమాజంలో స్థిరమైన మార్పుకు దారి తీస్తుందని సీతక్క సూచించారు. "హౌ టు రెస్పెక్ట్ ఉమెన్" అనే భావనను విద్యా ప్రణాళికలో భాగం చేయడం ద్వారా రేపటి తరాలు సమాన హక్కుల దిశగా ముందడుగు వేస్తాయని మంత్రి సీతక్క విశ్వసిస్తున్నారు.ఉచిత బస్సు ప్రయాణంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. మహిళలు ఐక్యంగా ఉంటే అద్భుతాలు సాధించగలరని.. అందుకే కొందరు అసత్య సమాచారం పంచి ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలు నేడు ఆర్థిక పరంగా బలపడుతున్నాయన్న వాస్తవాన్ని గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సాధికారత కోసం పలు రంగాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. మహిళల కోసం రూపొందించిన పథకాలు సమాజంలో సమానత్వాన్ని పెంచడమే కాకుండా.. వారి జీవితాలను మరింత స్థిరంగా నిలబెట్టేందుకు తోడ్పడుతున్నాయన్నారు. ఆర్థిక రంగంలో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు పెద్దఎత్తున ప్రోత్సాహం లభిస్తోంది. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సౌకర్యాలు, చిన్న వ్యాపారాలు, పెట్రోల్ బంకులు, మార్కెటింగ్ సెంటర్లు నడపడానికి అవకాశాలు ఇవ్వడం ద్వారా వారు ఆర్థిక పరంగా స్వావలంబన సాధిస్తున్నారు.


## బోరుబావుల నుంచి సెగలు కక్కే వేడి నీరు.. ఊర్లో ఎక్కడ బోరు వేసినా సరే, ఎందుకలా..?

హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పగిడేరులో బోరుబావుల నుంచి వేడి నీళ్లు వస్తుండటంతో ఆ గ్రామం ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇక్కడ 80 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో నీరు లభిస్తుండటంతో రైతులు వ్యవసాయానికి వాడుకుంటున్నారు. అంతేకాకుండా, జియో థర్మల్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో పరిశోధనలు జరుగుతున్నాయి. ఇది దేశంలోనే ప్రత్యేకమైన గ్రామంగా నిలిచింది.సాధారణంగా బోరుబావుల నుంచి మంచి నీళ్లు లేదా ఉప్పు నీళ్లు వస్తుంటాయి. కానీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామంలో మాత్రం సెగలు కక్కే వేడి నీళ్లు ఉబికి వస్తాయి. ఈ అరుదైన భూతాప జలాల వల్ల ఆ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. దాదాపు 3500 జనాభా ఉన్న ఈ గ్రామం ఇప్పుడు వ్యవసాయం, విద్యుత్ ఉత్పత్తి రంగంలో పరిశోధనా కేంద్రంగా మారింది.పగిడేరు గ్రామంలో పొలాల వద్ద, ఊరి పొలిమేరల్లో వేసిన బోరుబావుల నుంచి ఎలాంటి మోటార్లు లేకుండానే వేడి నీళ్లు నిరంతరాయంగా బయటకు వస్తుంటాయి. ఈ నీళ్ల ఉష్ణోగ్రత దాదాపు 80 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. రైతులు ఈ నీటిని నేరుగా పంటలకు ఉపయోగించకుండా.. మొదట వాటిని మడులలో నిల్వ ఉంచి, ఆ తర్వాత వ్యవసాయానికి వాడుకుంటారు. ఒకప్పుడు నీటి కొరతతో ఇబ్బంది పడిన ఈ గ్రామంలో ఇప్పుడు ఈ భూతాప జలాల వల్ల



ఏటా దాదాపు వంద ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. వేసవిలో కూడా నిరంతరాయంగా నీళ్లు లభిస్తుండటంతో రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం సింగరేణి సంస్థ ఈ ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలను వెతికేందుకు తవ్వకాలు చేపట్టింది. అలా తవ్విన ప్రతి చోటా సలసలా మరిగే వేడి నీళ్లు బయటకు వచ్చాయి. ఆ తర్వాత 2014లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందం ఈ వేడి జలాలపై పరిశోధనలు ప్రారంభించింది. సుమారు 1,000 మీటర్ల లోతులో నీళ్లు 180 నుంచి 220 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉన్నట్లు వారు గుర్తించారు. భూ అంతర్భాగంలో ఉన్న పగుళ్లే ఈ వేడికి కారణమై ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.భూతాప జలాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో పగిడేరులో 2021లో ఒక ప్రయోగాత్మక జియో థర్మల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిధులు మంజూరు చేయగా.. సింగరేణి, శ్రీరామ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌లో పరిశోధనలు చేస్తున్నాయి. భారతదేశవ్యాప్తంగా 381 భూతాప ప్రాంతాలు ఉన్నప్పటికీ వాటిలో జియో థర్మల్ ప్లాంట్‌కు పగిడేరు అత్యంత అనుకూలమైన ప్రదేశమని గుర్తించారు. ఇక్కడ ఇప్పటికే ప్రయోగాత్మకంగా 20 కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం వాణిజ్యపరంగా 122 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రణాళికతో పనులు చేపడుతున్నారు.తాజాగా.. కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ తన జాతీయ పాలసీలో పగిడేరులోని భూతాప క్షేత్రాన్ని జియో థర్మల్ ప్లాంట్‌కు అనుకూలమైనదిగా పేర్కొంది. దీనివల్ల ఈ ప్లాంట్‌కు అవసరమైన పరికరాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకునేందుకు ఇంపోర్ట్ డ్యూటీ, జీఎస్టీ వంటి మినహాయింపులు లభిస్తాయి. సహజసిద్ధంగా లభిస్తున్న ఈ వేడి నీళ్లు వ్యవసాయానికే కాకుండా, విద్యుత్ ఉత్పత్తికి కూడా ఉపయోగపడటంతో పగిడేరు గ్రామం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది.

## రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డు స్థలాల వేలం.. తక్కువ ధరకే ప్లాట్లు దక్కించుకోవచ్చు..!



హైదరాబాద్: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఆదాయం పెంచుకునేందుకు రెండో విడత వేలానికి సిద్ధమైంది. రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డు స్థలాలు, ఫ్లాట్లను వేలం వేయడం ద్వారా రూ.3,500 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ ఆదాయాన్ని పేద, మధ్య తరగతి ప్రజల గృహ నిర్మాణ పథకాలకు వినియోగించనున్నారు. త్వరలోనే వేలం వివరాలు వెల్లడించనున్నారు. రాష్ట్రంలోని గృహ నిర్మాణశాఖ ఆదాయాన్ని పెంచుకునే దిశగా మరో ముందడుగు వేసింది. ఖాళీగా ఉన్న రాజీవ్ స్వగృహ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డు స్థలాలు, ఫ్లాట్లను రెండో విడతలో వేలం వేయడానికి సిద్ధమైంది. ఈ వేలం ద్వారా భారీ ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తంగా రాజీవ్ స్వగృహ , హౌసింగ్ బోర్డు స్థలాల వేలం ద్వారా రూ.3,500 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీనికి తోడు, మొదటి విడతలో జరిగిన వేలం ద్వారా రూ.1,200 కోట్లకు పైగా ఆదాయం సమకూరడం ప్రభుత్వ లక్ష్యాలకు మరింత బలాన్నిచ్చింది. తొలి విడత సక్సెస్ కావటంతో మిగిలిన ఆస్తులను వేలం వేయడానికి గృహ నిర్మాణ శాఖకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. దీంతో తాజాగా రెండో విడత వేలానికి నోటిఫికేషన్ ఇచ్చింది.రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఈ విడతలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని పోచారం, గాజులరామారం ప్రాంతాల్లోని టవర్లలో ఉన్న ఫ్లాట్లను వేలం వేయనున్నారు. వీటి ద్వారా రూ.100 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. గతంలో మంత్రిమండలి ఉపసంఘం ఆమోదించిన మహబూబ్‌నగర్ జిల్లాలోని పోతులమడుగు, అమిస్తాపూర్లలోని ఖాళీ స్థలాలతో పాటు, గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాలైన తొర్రూర్, కుర్మల్‌గూడ, బహదూర్‌పల్లి, జవహర్‌నగర్‌లోని ఖాళీ ప్లాట్లను కూడా వేలం వేయడానికి సిద్ధమవుతున్నారు. హౌసింగ్ బోర్డు పరిధిలో గ్రేటర్ హైదరాబాద్‌లోని చింతల్ హౌసింగ్ బోర్డు కాలనీ, ఐడీపీఎల్ కూడలి, నిజాంపేట ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు, ఫ్లాట్ల ద్వారా మరో రూ.100 కోట్లు సమకూర్చుకోవాలని భావిస్తోంది.గృహ నిర్మాణ శాఖకు ఈ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద, మధ్య తరగతి ప్రజల గృహ నిర్మాణ పథకాలకే ఉపయోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రజల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంతో పాటు ప్రభుత్వానికి నిధులు సమకూర్చుకోవడం ఈ వేలం ప్రక్రియ ప్రధాన లక్ష్యం. త్వరలోనే ఈ వేలం ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు, తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఈ వేలం ద్వారా సామాన్య ప్రజలు కూడా అనువైన ప్రదేశాల్లో తక్కువ ధరకే ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది.

# PM Modi Birthday Special: Delhi CM Unveils 'Namo Pragati Dilli' Song In 21 Languages

Delhi Chief Minister Rekha Gupta unveiled a song dedicated to Prime Minister Narendra Modi's birthday, which falls on September 17. The song, titled "Namo Pragati Dilli — Baal Swar Se Rashtra Swar Tak," was crafted by Delhi's Education Department. It features students singing in 21 languages to honour Modi's 75th birthday.Gupta expressed gratitude towards Modi, highlighting his contributions to Delhi over the years. She remarked, "For years, PM Modi has worked for Delhi like a lifeline. Despite this, the previous governments have continuously criticised him and used inappropriate language. Today, our government expresses its heartfelt gratitude to him."The Chief Minister also acknowledged school students for their birthday wishes to the Prime Minister. She assured them that their handmade cards would be sent promptly so that Modi receives them on Wednesday. Gupta stated, "I promise to send your cards today itself so that he gets them tomorrow...He will like the way you have wished him in multiple languages in



this song."In conjunction with the birthday celebrations, a special morning walk is scheduled for Wednesday at 7 AM on Kartavya Path. This event is part of the broader festivities marking Modi's milestone birthday.During the 15-day 'Sewa Pakhwada', various educational initiatives will be introduced by the government. Gupta mentioned plans for new curricula and programmes such as CM Shri schools, Rashtra Neeti, Neev, and Nipun. These efforts aim to enhance children's learning experiences and personal develop ment.The launch of these initiatives underscores the government's commitment to improving education and fostering growth among young learners. The focus remains on equipping children with skills necessary for their future.The song launch and associated events reflect a blend of cultural celebration and educational advancement. They highlight the government's dedication to honouring leaders while promoting progress in key societal areas.

## Bigg Boss Kannada 12: Is Sameer, Linked to Dharmasthala Controversy, Really Taking part in Sudeep's show?

With only 11 days to go for the grand Bigg Boss Kannada 12 launch, rumours have been floating around the contestants who will take part in Kiccha Sudeep-hosted show.One name in the rumoured ist that has raised eyebrows is YouTuber MD Sameer, who shot to limelight after coming up with Ai videos on Sounjaya murder case and a communally sensitive video on his channel regarding the alleged Dharmasthala mass burial case Bigg Boss Kannada 12 Is Sameer Linked to Dharmasthala Controversy Really Taking part in Sudeep s ShowThis isn't his first legal run-in. In April, Sameer faced a Rs 10-crore defamation suit from Shri Kshetra Dharmasthala's representatives, D Harshendra Kumar and Nischal D, accusing him of maligning the temple's reputation with misleading content around the 14-year-old murder of college student Soujanya.On August 24, Sameer appeared before the Belthangady police to answer for a separate case. The Dharmasthala police had registered a case against him for a communally sensitive, AI-generated video that they say spread false information and caused public outrage. According to police, the video contained fabricated details that went beyond what was in the official court complaint.After obtaining anticipatory bail on August 21 with a bond of ?75,000, Sameer is required by the court to cooperate with police and make himself available for the investigation.

## Strict Action Advised Against Drug Abuse: District SP Issues Warning



Royal Journalism (Bapatla), September 17:District Superintendent of Police (SP) B. Umamaheshwar has strongly warned that the transportation, sale, and consumption of narcotic substances are criminal offenses punishable by law. He specifically urged students and the youth to stay away from such harmful substances.To raise awareness on this critical issue, various programs were organized across schools and colleges in the district. These initiatives were conducted by Eagle teams and local police officers under the jurisdiction of regional police stations, focusing on educating students about the dangers of drug abuse.According to the District SP, substances such as cannabis, heroin, cocaine, and other narcotics severely damage the brain, mental health, heart, liver, and other vital organs. He emphasized that what may begin as an experimental attempt for "fun" often leads to lifelong addiction.The police department is actively collaborating with the De-Addiction Center (Chinnaganjam, Bapatla) to provide medical treatment and counseling services to help addicts overcome their dependency.District SP further appealed that anyone with information related to drug activities must immediately report to the concerned Police Station SHO or call the toll-free numbers 1972 or 112. He assured that the identity of whistleblowers would be kept completely confidential.In conclusion, the District SP stressed that the future of the nation depends on its youth. He called upon every citizen to cooperate with the police in eradicating drug-related threats and freeing society from the dangerous illusion of substance abuse

## Chennai's First Steel Flyover: Launch Date, Budget, Lifespan & Other Details

Chennai is all set to witness a significant infrastructure milestone with the impending inauguration of its first-ever steel flyover, designed to ease the long-standing traffic congestion in the bustling T Nagar area.Spanning 1.2 kilometers, the steel flyover will connect the ramp of the existing South Usman Road flyover to CIT Nagar 1st Main Road, ultimately linking up to the junction with CIT Nagar 4th Main Road. This strategic connection is part of a larger effort to facilitate smoother movement between Anna Salai and the commercial hub of T Nagar, enabling commuters to pass through the busy Panagal Park area in under five minutes-a sharp contrast to the often gridlocked traffic experienced today.The entire project, estimated to cost around ?131 crore, marks a significant technological advancement in the city's infrastructure development. Notably, this will be Chennai's-and Tamil Nadu's-second fully steel bridge, following the precedent set by the structure in Marthandam, Kanyakumari district. The flyover stands as an engineering marvel. Its structure comprises 53 steel piers supporting three 8.5-meter-wide girders, topped with a steel deck sheet. Above this deck lies a 20-centimeter thick concrete slab, finished with a bitumen road surface to ensure smooth and durable travel. The bridge itself rises 6.5 meters above ground level, with its underground foundation extending approximately 30 meters deep, ensuring stability and longevity.Designed as a two-lane passage, the



steel flyover is expected to have a service life of 50 years, promising long-term benefits for Chennai's ever-growing vehicular traffic. The project has progressed steadily since its launch in March 2023, with over 96% of the work already completed. Final touches such as road laying, median painting, and installation of signboards are in the pipeline, with only minor works pending.

## Putin To Netanyahu, World Leaders Wish PM Modi On 75th B'day With Messages of Friendship

Prime Minister Narendra Modi marked his 75th birthday on Wednesday with an outpouring of admiration and heartfelt wishes from across the globe. The day was not only a celebration of his personal milestone but also a reflection of his growing stature on the world stage.US President Donald Trump was the first person among the global leaders to personally call Modi on the eve of his birthday. In a message shared later, Trump said: "Just had a wonderful phone call with my friend, Prime Minister Narendra Modi. I wished him a very Happy Birthday! He is doing a tremendous job. Narendra: Thank you for your support in ending the War between Russia and Ukraine! President DJT."Modi responded with warmth, calling Trump "my friend" and reaffirming his commitment to deepening India-US relations.Russian President Vladimir Putin sent a detailed message lauding Modi's leadership: "Your work as head of government has earned you great respect from your compatriots and enormous prestige on the international stage. Under your guidance, India has achieved impressive results in the social, economic, scientific and technological spheres... I highly appreciate our close comradely relations."Italian Prime Minister Giorgia Meloni praised Modi's strength and vision: "His strength, his determination, and his ability to lead millions of people are a source of inspiration. With friendship and esteem, I wish him health and ener-




gy to continue leading India toward a bright future and to further strengthen the relations between our Nations."Israeli Prime Minister Benjamin Netanyahu echoed the sentiment: "Prime Minister Modi, my good friend Narendra, I want to wish you a happy birthday... we can bring our partnership and our friendship to even greater heights. Happy birthday, my friend."Australian Prime Minister Anthony Albanese shared a video message: "Happy Birthday to my friend Prime Minister Modi. Australia is proud to share such a strong friendship with India... I look forward to catching up with you soon, Prime Minister, and many more years of friendship and progress."New Zealand Prime Minister Christopher Luxon also sent a warm greeting: "Kia ora, namaskar, my good friend Prime Minister Modi. Congratulations on your 75th birthday... I'm really excited about New Zealand partnering more with India to achieve that vision... I wish you a very, very happy birthday."Russian Ambass ador Denis Alipov, in a heartfelt post in Hindi, wrote: "Heartfelt birthday greetings and best wishes to the Honourable Prime Minister of India, Shri @narendramodiji! We are grateful for his invaluable contribution in taking the decades-old friendship between Russia and India to new heights..."Bill Gates, founder of the Gates Foundation, also joined in: "Prime Minister Modi, my best wishes to you on your 75th birthday... The Gates Foundation values our partnership with the Government of India immensely... Once again, my warmest wishes to you on this milestone occasion."Back in India, the day was marked by tributes from leaders across the political spectrum. President Droupadi Murmu praised Modi for instilling a culture of ambitious goal-setting and said the world was watching India with confidence under his leadership.Union Home Minister Amit Shah, Chief Ministers, and BJP leaders reflected on Modi's journey from humble beginnings to becoming a global statesman. His Holiness the Dalai Lama also sent wishes for continued good health.The BJP launched a nationwide "Sewa Pakhwada" campaign to honor the occasion, featuring blood donation drives, health camps, and cleanliness initiatives. Across the country, schools created rangoli tributes, gurudwaras held special prayers, and Ganga Aarti ceremonies lit up the evening.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Delhi Interstate Buses Start Again Next Week: Full List of Routes, Fares and Timings

The Delhi government is preparing to restart its interstate bus service nearly 15 years after it was suspended. According to officials, the Delhi Transport Corporation (DTC) will roll out the first phase of operations on September 25, beginning with services to Baraut. The move comes after years of planning and follows the approval earlier this year of a proposal to reintroduce interstate connectivity with 100 new buses.The first phase of the launch will include three buses connecting Delhi to Baraut. An official explained that the government chose a nearby destination for the launch to test the system before expanding operations. While the original plan was to introduce electric buses on all routes, the lack of charging infrastructure in distant states has delayed this shift. Instead, the upcoming rollout will rely on BS-VI compliant buses operated under a wet lease model, with private concessionaires running services on behalf of the DTC.The DTC has already identified 17 major interstate routes for the revival, including popular destinations such as Rishikesh, Haridwar,



and Dehradun in Uttarakhand; Panipat in Haryana; Ayodhya, Lucknow, and Moradabad in Uttar Pradesh; as well as Amritsar, Chandigarh, and Jammu. Officials confirmed that once the concessionaire is finalised, the buses will be deployed in stages across these routes.The new long-route buses are expected to be 12 metres long, air-conditioned, and equipped with adequate luggage space. Fares will be finalised after agreements are signed, but authorities assured that prices would remain affordable and lower than most private operators currently on the same routes.Delhi's interstate bus service was suspended in 2010 when the city transitioned its fleet to CNG, as neighbouring states lacked the infrastructure to support CNG buses. For decades prior, DTC buses were a trusted and affordable choice for passengers travelling to nearby states. The relaunch of the service is expected to restore that legacy, providing comfortable and economical interstate travel for thousands of daily commuters.

# Khalistan Outfit Sikhs for Justice Threatens To Siege Indian Consulate In Vancouver




Sikhs for Justice (SFJ), a banned Khalistani group, has threatened to "siege" the Indian consulate in Vancouver in Canada and advised Indo-Canadians to avoid visiting the consulate on September 18. The notice has been widely circulated, urging people to stay away from the consulate on that date.The SFJ's notice also highlighted former Canadian PM Justin Trudeau's accusations against India. He alleged that Indian agents were involved in the assassination of Khalistani separatist leader Hardeep Singh Nijjar. The SFJ accused Indian consulates of operating "spy networks" against those campaigning for a Khalistani referendum.The SFJ has announced a 12-hour siege starting at 8 am local time on Thursday. They claim this action is to demand accountability for what they describe as Indian state-directed espionage and intimidation on Canadian soil. The notice specifically warns Indo-Canadians planning routine visits to choose another date.A poster released by SFJ features India's High Commissioner-designate Dinesh Patnaik with a target over his face. The text below reads, "New face of India's Hindutva terror in Canada." This inflammatory message accompanies their call for action against the consulate.This threat comes over a year after diplomatic relations between India and Canada deteriorated. This followed Trudeau's allegations of Indian involvement in Nijjar's killing in 2023. India dismissed these claims as "absurd" and subsequently recalled six diplomats, including the High Commissioner, while expelling six Canadian diplomats.In an effort to mend ties, both countries recently appointed new high commissioners: Dinesh K Patnaik for India and Christopher Cooter for Canada. Patnaik is currently serving as India's ambassador to Spain and will soon assume his role in Ottawa.The SFJ's notice also mentions that Inderjeet Gosal, a Khalistani leader and SFJ coordinator, was offered "witness protection" by the Royal Canadian Mounted Police. Gosal was arrested last year following a violent attack at a Hindu temple in the Greater Toronto Area (GTA).As tensions rise with this looming threat, authorities are likely on high alert to ensure safety and security around the consulate premises during this period of unrest.

# Modi-Trump Phonecall: What Happened?

After United States president Donald Trump imposed 50% tariffs in India for the ongoing oil trade with Russia, things were not looking promising between the two countries. Subsequently, India looked to strengthen the bonding with neighbouring countries, Russia, and China.Incidentally, something very interesting has happened now as Donald Trump took the occasion of Modi's birthday to have a telephonic conversation and discuss several topics, including the trade issues.Shortly, after this telephonic conversation to Trump thanked Modi and said "Just had a wonderful phone call with my friend, Prime Minister Narendra Modi. I wished him a very Happy Birthday!



He is doing a tremendous job. Narendra: Thank you for your support on ending war between russia and ukraine".On that note, Indian prime minister, Narendra Modi had also shared an interesting tweet about the conversation with Trump.Thank you, my friend, President Trump, for your phone call and warm greetings on my 75th birthday. Like you, I am also fully committed to taking the India-US Comprehensive and Global Partnership to new heights. We support your initiatives towards a peaceful resolution of the Ukraine conflict.The is still some ongoing conflict between India and United States regarding the tariff situation, but such telephonic conversations can come a long way in sorting out the same.

# As ITR Site Crashes, 1 Day Extended for Filing!


The last date for filing the income tax returns for September 15. However, there was a major issue here as the income tax website witnessed substantial traffic and crashed multiple times through the course of the day on Monday.The Income Tax Department has given taxpayers one more day to file their Income Tax Returns (ITR) for the financial year 2024-25. The original last date to file was July 31, 2025. Later, it was extended to September 15, 2025.Now, because of technical issues on the e-filing portal, the deadline has been pushed further to September 16, 2025.Many taxpayers reported difficulties while using the portal, especially during the last days of filing. To solve these problems, the department also announced that the portal would be under maintenance from 12:00 AM to 2:30 AM on September 16.By giving this small extension, the authorities want to make sure that everyone gets a fair chance to complete the process without stress.Filing ITR on time is very important. It helps avoid penalties




and interest charges. It also makes future financial work like taking loans or visas easier.With this extension, taxpayers who could not finish their filing due to technical problems now have one more day to complete it. The department has advised people not to wait until the last moment, but to use this time wisely and file their returns smoothly.


# World champion Usain Bolt Struggling To Breathe: What's Up?

Major athlete, Usain Bolt, once celebrated as the fastest man on the planet, has opened up about his current lifestyle after retiring from competitive athletics.Now 39, the legendary sprinter admits that age and lack of rigorous training have changed his physical condition. He revealed that he often feels short of breath while climbing stairs, something unimaginable during his peak sprinting years.Bolt explained that his life is now much slower and centered around simple routines. His days usually begin with seeing his children off to school, followed by relaxing at home, watching movies, or spending time building Lego sets.The former world record holder acknowl-




edged that his body is no longer in the same shape it used to be when he dominated the track. He also shared that he spends most of his time indoors, preferring to rest and enjoy quiet activities rather than push himself physically.However, Bolt admitted he is considering doing laps or light running again to improve his stamina and breathing. His reflections show how even the greatest athletes face the natural effects of time, proving that human endurance has limits. Despite this, Bolt continues to enjoy life in his own rhythm, focusing on family and peace.It is strange to see the greatest track athlete of all time struggling to breathe while climbing stairs as this is something doesn't happen generally.







## ఓటమిలోనూ చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్.. భారత దిగ్గజం రికార్డ్ బ్రేక్!




ఆసియా కప్ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ జట్టు ఓడిపోయినప్పటికీ.. అఫ్గాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 2 వికెట్లు తీయడం ద్వారా టీ20 ఆసియా కప్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఈ రికార్డు భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పేరిట ఉండేది.అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఇప్పటికే అత్యధికంగా 173 వికెట్లు పడగొట్టిన రషీద్ ఖాన్.. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో కూడా అగ్రస్థానంలోకి చేరుకున్నాడు. బౌలర్‌గా ఉన్నాడు. ఆసియా కప్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో కేవలం 26 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. ఈ 2 వికెట్లతో రషీద్ ఖాన్ టీ20 ఆసియా కప్‌లో తన వికెట్ల సంఖ్యను 14కి పెంచుకున్నాడు. భువనేశ్వర్ కుమార్ 6 మ్యాచుల్లో 13 వికెట్లతో ఈ రికార్డును తన పేరిట ఉంచుకోగా.. రషీద్ ఖాన్ 10 మ్యాచుల్లోనే ఈ మైలురాయిని అందుకుని భువీని అధిగమించాడు.ఆసియా కప్ 2025లో అఫ్గానిస్తాన్ జట్టు తమ మొదటి మ్యాచ్‌లో హాంకాంగ్ జట్టును ఓడించి శుభారంభం చేసింది. కానీ రెండో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోయింది. ప్రస్తుతం గ్రూప్-బీలో బంగ్లాదేశ్ మూడు మ్యాచుల్లో 4 పాయింట్లతో, శ్రీలంక రెండు మ్యాచుల్లో 4 పాయింట్లతో ముందంజలో ఉన్నాయి. ఆఫ్గానిస్తాన్ రెండు మ్యాచుల్లో 2 పాయింట్లతో ఉంది. అఫ్గానిస్తాన్ మెరుగైన నెట్ రన్‌రేట్ కలిగి ఉండటంతో తమ చివరి మ్యాచ్‌లో శ్రీలంకను ఓడిస్తే నేరుగా సూపర్-4కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ ఓడిపోతే మాత్రం టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాల్సి వస్తుంది.

## "ఆదేశాల ప్రకారమే": భారత్-పాక్ క్రికెట్ వివాదంపై అఫ్రిది బాంబ్!



ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు పాక్ ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించడంపై పాక్ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. అయితే దీనికి భారత క్రికెటర్లను నిందించడం సరికాదని, సోషల్ మీడియా ఒత్తిడి, దేశభక్తి భావనల కారణంగా బీసీసీఐ నంచి వారికి పైనుంచి ఆదేశాలు వచ్చాయని షాహిద్ అఫ్రిది సంచలన ఆరోపణలు చేశారు.దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఆసియా కప్ గ్రూప్-ఏ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. మ్యాచ్ అనంతరం ఇరు జట్ల ఆటగాళ్లు ఆనవాయితీగా కరచాలనం చేసుకుంటారు. కానీ భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, జట్టు సభ్యులు దీనికి నిరాకరించి నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. ఈ సంఘటన పాకిస్థాన్ క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అయితే మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌పై ఫిర్యాదు చేసి టోర్నమెంట్ నుంచి తప్పుకుంటామని కూడా బెదిరించింది. ఈ చర్యకు నిరసనగా పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా పోస్ట్ మ్యాచ్ ప్రజెంటేషన్ వేడుకలో కూడా పాల్గొనలేదు.పాకిస్థాన్ మీడియా ఛానెల్ 'సమా టీవీ'లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో షాహిద్ అఫ్రిది మాట్లాడుతూ.. "ఆసియా కప్ ప్రారంభమైనప్పుడు భారత్-పాక్ మ్యాచ్‌ను బహిష్కరించాలనే ప్రచారాలు సోషల్ మీడియాలో విపరీతంగా సాగాయి. ఈ ఒత్తిడి కారణంగానే ఆటగాళ్లను బీసీసీఐని మా జట్టుతో చేతులు కలపవద్దని చెప్పడంలో ఆశ్చర్యం లేదు" అని షాహిద్ అఫ్రిది అన్నారు. "నా అభిప్రాయంలో ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధం. దీని వల్ల వారు ప్రపంచం ముందు మరోసారి సిగ్గుపడతారు. మా వైఖరి సరైనదే. మా పీసీబీ ఛైర్మన్ సరైన నిర్ణయం తీసుకున్నారు." అని షాహిద్ అఫ్రిది పేర్కొన్నారు. అయితే అఫ్రిది తన వ్యాఖ్యల్లో ఒక మెలిక పెడుతూ.. "భారత క్రికెటర్లను నేను తప్పుపట్టాలనుకోవడం లేదు. వారి పైనుంచి ఆదేశాలు వచ్చాయి." అని చెప్పడం విశేషం. ఆటగాళ్లు తమ దేశానికి గొప్ప రాయబారులుగా ఉండాలి తప్ప, అవమానకరంగా ప్రవర్తించకూడదని అఫ్రిది వ్యాఖ్యానించారు.ఈ వివాదంపై పీసీబీ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను మిగతా మ్యాచ్‌ల నుంచి తొలగించాలని ఐసీసీకి ఫిర్యాదు చేసింది. అయితే ఐసీసీ ఆ ఫిర్యాదును తిరస్కరించింది. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న పాకిస్థాన్ డిమాండ్‌ను ఐసీసీ అంగీకరించినట్లు తెలిసింది. పాక్ మ్యాచులకు ఆండీ పైక్రాఫ్ట్‌ను ఐసీసీ దూరం పెట్టినట్లు తెలుస్తోంది. యూఏఈతో మ్యాచ్ కు రిఫరీగా రిచర్డ్‌సన్‌ను నియమించినట్లు సమాచారం.

## కళ్లు చూసి ఎగతాళి చేశారు.. కానీ ఇప్పుడు..




మనిషి అన్న తర్వాత లోపాలు సహజం. అయితే కొన్ని లోపాలకు భగవంతుడు పుట్టుకతోనే ఇస్తే మరికొన్ని మాత్రం మనం చేతులారా చేసుకుంటే వస్తాయి. ఆ లోపాలను చూసి కొందరు ఎగతాళి చేస్తూ ఉంటారు. ఫేమస్ డ్యాన్స్ మాస్టర్ గా పేరు సంపాదించుకున్న శాండీ మాస్టర్ ను కూడా అలానే గేలి చేశారట. తన కళ్లను చూసి డెత్ గోట్ ఐస్ అంటూ ఏడిపించేవారని చెప్పారు శాండీ.లియో, లోక, తాజాగా కిష్కింధపురి సినిమాల్లో విభిన్న పాత్రల్లో విలన్ గా నటించి అందరి దృష్టిని ఎట్రాక్ట్ చేసిన శాండీ మాస్టర్ రీసెంట్ గా తన జర్నీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను బయటపెట్టారు. అందరూ ఏడిపించిన ఆ కళ్ల వల్లే తాను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నానని, ఆ కళ్లు చూసే లోకేష్ కనగరాజ్ తనకు లియోలో సైకో క్యారెక్టర్ ను ఆఫర్ చేశారని అన్నారు.లియో సినిమా తర్వాత తనకు సైకో క్యారెక్టర్లు ఎక్కువగా వస్తున్నాయని, ఆ సినిమా లేకపోతే కిష్కింధపురిలో ఛాన్స్ వచ్చేది కాదని చెప్పారు. కౌశిక్ తన క్యారెక్టర్ ను డిజైన్ చేసిన విధానం ఎంతో ఎగ్జైట్ చేసిందని, అందుకే ఆ క్యారెక్టర్ ను రిలీజ్ వరకు సీక్రెట గా ఉంచామని, రిలీజయ్యాక స్క్రీన్ పై తనను అలా చూసి ఆడియన్స్ ఆశ్చర్యపోయారని చెప్పారు శాండీ.కిష్కింధపురిలో విశ్వవ పుత్ర అనే దెయ్యం పాత్రలో నటించిన శాండీకి అందరి నుంచి మంచి ప్రశంసలు వస్తున్నాయి. విశ్వవపుత్ర క్యారెక్టర్ చేయడం అంత ఈజీ కాదు. అంగవైకల్యం ఉన్నట్టు కనిపించాలి, ప్రతీ సీన్ లోనూ తన పాత్రకు గూని ఉన్నట్టు చూపించాలి. అయినప్పటికీ ఆ పాత్రను ఎంతో ఈజ్ తో చేసి అందరినీ మెప్పించారు.తాను ఈ పొజిషన్ రావడానికి ఎంతో కష్టపడ్డానని, చిన్నప్పుడు రూ.100, రూ.150 కోసం గుళ్లల్లో, పెళ్లిళ్లలో డ్యాన్సులు వేశానని చెప్పిన శాండీ ప్రస్తుతం తన ఫోకస్ అంతా యాక్టింగ్ పైనే ఉందని, ప్రస్తుతం పా. రంజిత్ నిర్మాణంలో హీరోగా ఓ సినిమాను చేస్తున్నానని, మలయాళంలో కథనార్ లో విలన్ రోల్ చేస్తున్నానని చెప్పారు. అలా అని డ్యాన్స్ ను వదిలేయడం లేదని, రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందుకెళ్లాలనుకుంటున్నట్టు శాండీ చెప్పారు.

## ఓజి కంప్లీట్ యాక్షన్ మూవీ కాదు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా టాలీవుడ్ యంగ్ టాలెంట్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్. అనౌన్స్‌మెంట్ నుంచే ఓజి పై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది.ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన హీరోయిన్ ప్రియాంక, సినిమా గురించి, పవన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుభవం గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు.

ఇదిలా ఉంటే ఓజి సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచే ఇదొక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అని ఎంతో హైప్ ఇచ్చుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓజి సినిమా కేవలం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మాత్రమే కాదని, ఇందులో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ఉంటుందని చెప్పి అందరికీ షాకిచ్చారు.ఫ్యామిలీ డ్రామా చుట్టూ యాక్షన్ ఓ పార్ట్ లా ఉంటుంది తప్పించి, ఓజి కంప్లీట్ యాక్షన్ డ్రామా కాదని ప్రియాంక చెప్పారు. సినిమాలో ఓజాస్ లైఫ్ ను మలుపు తిప్పే కణ్మణి పాత్రలో కనిపిస్తానని చెప్పిన ప్రియాంక, ఇప్పటివరకు తాను చేసిన పాత్రల్లో ఈ క్యారెక్టర్ తనకెంతో స్పెషల్ అని, పవన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ రావడం ప్రతీ రోజూ అదృష్టంగానే భావిస్తానని ఆమె చెప్పారు.ఓజి కోసం రెండున్నరేళ్లుగా వర్క్ చేస్తున్నానని చెప్పిన ప్రియాంక, ఎలక్షన్స్ లో గెలవక ముందు పవన్ ఎప్పుడు చూసినా సెట్ లో కూడా ఏదోకటి ఆలోచిస్తూనే ఉండేవారని, అస్సలు ఖాళీగా ఉండేవారు కాదని, పార్టీకి సంబంధించిన ఎవరితోనైనా మాట్లాడటం, లేదంటే పుస్తకాలు చదవడం లాంటివో చేసేవారని, ఎలక్షన్స్ లో గెలిచి డిప్యూటీ సీఎం అయ్యాక ఆయన సంతోషంగా, ప్రశాంతంగా మరింత బాధ్యతగా కనిపిస్తున్నారని, గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త నవ్వుతున్నారని, అంత పెద్ద స్థాయిలో ఉన్నా ఆయనెప్పుడూ సింపుల్ గానే ఉంటారని, నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తుంటారని ప్రియాంక తెలిపారు.పవన్ కళ్యాణ్ కు మంచి క్రేజ్ ఉందనే విషయం తనకు ముందే తెలుసని, కానీ ఆ క్రేజ్ ఈ స్థాయిలో ఉంటుందని తనకు తెలియదని, ఆయనతో కలిసి జర్నీ చేయడం మొదలుపెట్టాకే అసలు విషయం తెలిసిందని, ఎంత క్రేజ్, స్టార్‌డమ్, ఫేమ్ ఉన్నా ఆయన మాత్రం చాలా సింపుల్ గా ఉండటానికే ఇష్టపడుతూ, అందరినీ ఒకేలా చూస్తారని, అప్పుడప్పుడు ఆయన ఒక్కరే కూర్చుని ఉన్నప్పుడు పక్కకెళ్లి కూర్చునేదాన్నని, ఆ టైమ్ లో తనకు పుస్తకాల గురించి, పాలిటిక్స్ గురించి చెప్పేవారని ఆయన ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లోనూ హీరోనే అని ప్రియాంక తన అభిమానాన్ని చాటుకున్నారు.

## కాంచనకి శ్రీవల్లి తోడైతే.. పాన్ ఇండియా రచ్చ ఖాయం!

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప ఫ్రాంచైజీ మూవీలో శ్రీవల్లి పాత్రను పోషించడం ద్వారా రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. పుష్ప తర్వాత హిందీలో వరుస పెట్టి సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు అక్కడ చేయడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బాలీవుడ్ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు వస్తున్నప్పటికీ రష్మిక మందన్న సౌత్ సినిమాలను కొనసాగిస్తూనే ఉంది. అంతే కాకుండా కొన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేస్తూ బిజీగా ఉంది. ఈ సమయంలో ఈమెను ప్రముఖ కొరియోగ్రాఫర్ కమ్ డైరెక్టర్ రాఘవ లారెన్స్ సంప్రదించాడు అనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కోలీవుడ్‌లో ప్రస్తుతం ఈ వార్త ప్రముఖంగా వినిపిస్తోంది. తమిళ సినిమా ఇండస్ట్రీ వర్గాల వారు వీరిద్దరి కాంబోలో మూవీ ఉంటుందని బలంగా చెబుతున్నారు.ప్రస్తుతం రాఘవ లారెన్స్ కాంచన 4 సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటి వరకు వచ్చిన కాంచన ఫ్రాంచైజీ సినిమాలకు పాన్ ఇండియా రేంజ్‌లో మంచి హిట్ టాక్ వచ్చింది. అందుకే ఈ సినిమాపై అన్ని భాషల



ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉంటాయి. ఇది తమిళ సినిమా అయినప్పటికీ తెలుగులో డైరెక్ట్ తెలుగు సినిమా స్థాయిలో విడుదల కావడం మనం చూడబోతున్నాం. అంతే కాకుండా ఇతర భాషల్లోనూ కాంచన 4 సినిమా భారీ రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా పూజా హెగ్డే నటిస్తూ ఉండగా, కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్ నోరా ఫతేహీ నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇదే సమయంలో కీలకమైన దెయ్యం పాత్రను రష్మిక మందన్నతో చేయిస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేశారట. అందుకే లారెన్స్ చిన్న చిన్న మార్పులు చేసి రష్మిక వద్దకు వెళ్లాడని వార్తలు వస్తున్నాయి.నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను చేసేందుకు రష్మిక ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అందుకే కాంచన 4 సినిమాలో ఈ శ్రీవల్లి ఉంటుంది అనే విశ్వాసం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు లారెన్స్ ఆమెను సంప్రదించాడా లేదా అనేది మాత్రం ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. సోషల్ మీడియాలో ఎవరికి తోచిన విధంగా వారు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. కాంచన 4 లో దెయ్యంగా రష్మిక నటిస్తే ఖచ్చితంగా పాన్ ఇండియా రేంజ్‌లో రచ్చ రచ్చ అన్నట్లుగా కలెక్షన్స్ నమోదు కావడం ఖాయం. బాక్సాఫీస్ షేక్ కావాలంటే రష్మిక వంటి స్టార్ కాస్ట్ కాంచన 4 లో అవసరం అని లారెన్స్ కూడా భావిస్తున్నాడని, అందుకే ఆమెకు అత్యధిక పారితోషికం ఇచ్చి మరీ నటింపజేసే ప్రయత్నాలు చేస్తున్నారు అంటూ వార్తలు వస్తున్నాయి. అసలు విషయం ఏంటి అనేది ముందు ముందు తెలిసే అవకాశాలు ఉన్నాయి.సూపర్ హిట్ ఫ్రాంచైజీ మూవీ అయిన కాంచన 4 లో ఈమె ఉంటే ఖచ్చితంగా మంచి బిజినెస్ క్రియేట్ కావడంతో పాటు, మంచి బజ్ క్రియేట్ అవుతుంది అనేది ఇండస్ట్రీ వర్గాల అభిప్రాయం. ప్రస్తుతం రష్మిక మందన్నకు ఉన్న మార్కెట్ నేపథ్యంలో కాంచన 4 లో ఆమె నటిస్తే ఖచ్చితంగా అత్యధిక పారితోషికం ఇవ్వాల్సి ఉంటుంది. పైగా దెయ్యం పాత్రకు ఒప్పుకోవాలంటే అంతకు ముందు తీసుకున్న పారితోషికంతో పోల్చితే ఎక్కువగానే ఆమె డిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయి. భారీ బడ్జెట్‌తో కాంచన 4 ను ప్లాన్ చేస్తున్నారు కనుక ఆమె పారితోషికం వారికి సమస్య కాకపోవచ్చు. కానీ రష్మిక కు సినిమాలో స్కోప్ ఉందా, నిజంగానే లారెన్స్ ఆమెను సంప్రదించాడా అనే విషయాలపై చర్చ జరుగుతోంది. రష్మికను ఇప్పటికే చాలా మంది సోషల్ మీడియాలో ఈ విషయమై తెగ సంప్రదించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇప్పటి వరకు ఎటువైపు నుంచి క్లారిటీ రాలేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM